క్లుప్తంగా

సామేల్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు



మందుల సామేల్‌తో నాయకులు

నాగారం : అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందిన మందుల సామేల్‌ను సోమవారం ఫణిగిరి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, రమేష్, రావుల లింగయ్య, సల్ల రమేష్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల సంబరాలు



నాగారంలో రామచంద్రారెడ్డికి స్వీట్లు తినిపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగారం : అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపుతో నాగారం మండల కేంద్రంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జగదీష్‌రెడ్డి తండ్రి గుంటకండ్ల రామచంద్రారెడ్డికి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, గుండగాని అంబయ్య, దోమల బాలమల్లు, యారాల రాంరెడ్డి, చిప్పలపల్లి సోమయ్య, ఈరేటి అంజయ్య, చిల్లర చంద్రమౌళి, బండగొర్ల ఎల్లయ్య, ఆంజనేయులు, దేవరకొండ మురళి, సోమలింగం పాల్గొన్నారు.

ఎమ్మార్సీకి చేరిన పార్ట్-2 పాఠ్యపుస్తకాలు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పార్ట్-2 పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి. పాఠశాలల పునఃప్రారంభం సమయంలో పార్ట్-1 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. అయితే ప్రస్తుతం పాఠశాలల్లో పార్ట్-2లో ఉన్న పాఠ్యాంశాలు మొదలవుతున్నాయి. దీంతో మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలలకు గాను 2,727 పార్ట్-2 పాఠ్యపుస్తకాలు జిల్లా నుంచి స్థానిక ఎమ్మార్సీకి సోమవారం వచ్చాయి. హెచ్‌ఎంలు వెంటనే పార్ట్-2 పుస్తకాలను తీసుకెళ్లాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు.

మొక్కు తీర్చుకున్న అభిమాని

తిరుమలగిరి : కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ గెలుపొందడం పట్ల ఆ పార్టీ నాయకుడు, అభిమాని తిరుమలగిరిలోని కోట మైసమ్మ ఆలయంలో సోమవారం 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నాడు. కార్యక్రమంలో దొంతరబోయిన నాగరాజు, మహేష్, అశోక్, ఉపేందర్, శ్రావణ్, వెంకటేష్, లింగస్వామి, రాజ్‌కుమార్, మురళి పాల్గొన్నారు.

భవిష్యత్ తరాలకు ఆదర్శం

భానుపురి : పాస్టర్ ల్యూక్ బోధనలు భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని సూర్యాపేట బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఎం.ప్రభుదాస్ అన్నారు. దివంగత పాస్టర్ ల్యూక్ 50వ సంవత్సరికం సందర్భంగా సూర్యాపేట జనరల్ ఆస్పత్రిలో రోగులు, సహాయకులకు సోమవారం అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ స్వరూపారాణి, పాస్టర్ ప్రవీణ్ కుమార్, నోయల్, సందీప్, సంస్థ నిర్వాహకులు మదనాచారి, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

గ్రామాల్లో కారుదే జోరు

- సూర్యాపేట నియోజకవర్గంలోని గ్రామాల్లో బీఆర్‌ఎస్‌కే ఆధిక్యం



సూర్యాపేట : సూర్యాపేట పట్టణంలో బీఆర్‌ఎస్ పార్టీనే ఆధిక్యం కనబరిచింది. బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్ రెడ్డికి సూర్యాపేట పట్టణంలో 22,116 ఓట్లు రాగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డికి 17901 ఓట్లు, బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుకు 16,346 ఓట్లు వచ్చాయి. ఇక బీఎస్పీ అభ్యర్థి జానయ్య యాదవ్‌కు 229 ఓట్లు వచ్చాయి.

సూర్యాపేట మండలంలో 664 ఓట్ల మెజార్టీ

సూర్యాపేట మండలంలోని గ్రామాల్లో 1 నుంచి 35 బూత్‌లు ఉన్నాయి. ఈ బూత్‌లల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డికి 10,994 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్‌రెడ్డికి 10,334ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్‌కు 3346ఓట్లు, బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావుకు 3654 ఓట్లు వచ్చాయి. జగదీష్‌రెడ్డికి సూర్యాపేట మండలం నుంచి 664ఓట్ల మెజార్టీ లభించింది.

ఆత్మకూరు ఓటర్లు కాంగ్రెస్ వైపు..!

ఆత్మకూరు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థికి స్వల్ప మెజార్టీని తెచ్చిపెట్టింది. ఇక్కడ బీఆర్‌ఎస్ అభ్యర్థికి 12,447 ఓట్లు రాగా కాంగ్రెస్ అభ్యర్థికి 13729 ఓట్లు వచ్చాయి. ఇక మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు 6946 ఓట్లతో నిలిచారు. వట్టె జానయ్య యాదవ్‌కు 2585 ఓట్లు పోలయ్యాయి.

చివ్వెంల మండలంలో..

చివ్వెంల : మండలంలోని గ్రామాల్లో చాలావరకు బీఆర్‌ఎస్ పార్టీనే ఆధిక్యం కనబరిచింది.

గ్రామాల వారీగా పార్టీల ఆధిక్యం..

ఐలాపురంలో బీఆర్‌ఎస్‌కు 584ఓట్లు, కాంగ్రెస్‌కు 528ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 56 ఓట్ల మెజార్టీ పొందింది. కుడకుడ బీఆర్‌ఎస్‌కు 1795ఓట్లు, కాంగ్రెస్‌కు 2227ఓట్లు రాగా కాంగ్రెస్ 442 ఓట్ల మెజార్టీ పొందింది. బీబీగూడెంలో బీఆర్‌ఎస్‌కు 838ఓట్లు, కాంగ్రెస్‌కు 756ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 82ఓట్ల మెజార్టీ లభించింది. గాయంవారిగూడెంలో బీఆర్‌ఎస్‌కు 521 ఓట్లు కాంగ్రెస్‌కు 483ఓట్లు పోలవగా బీఆర్‌ఎస్ 38ఓట్ల ఆధిక్యం కనబరిచింది. వాల్యతండాలో బీఆర్‌ఎస్‌కు 580ఓట్లు, కాంగ్రెస్‌కు 366ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 214ఓట్ల మెజార్టీ పొందింది. లక్ష్మణ్‌నాయక్ తండాలో బీఆర్‌ఎస్‌కు 609ఓట్లు, కాంగ్రెస్‌కు 932ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 323ఓట్ల మెజార్టీ లభించింది. పాశ్యానాయక్ తండాలో బీఆర్‌ఎస్‌కు 623ఓట్లు, కాంగ్రెస్‌కు 958ఓట్లు రాగా కాంగ్రెస్ 335ఓట్ల మెజార్టీ పొందింది. వట్టిఖమ్మంపహాడ్‌లో బీఆర్‌ఎస్ 796ఓట్లు, కాంగ్రెస్ 337ఓట్లు పొందగా బీఆర్‌ఎస్ 459ఓట్ల మెజార్టీ పొందింది. బి.చందుపట్లలో బీఆర్‌ఎస్‌కు 1094ఓట్లు, కాంగ్రెస్‌కు 1016ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 78ఓట్ల మెజార్టీ లభించింది. మోదిన్‌పురంలో బీఆర్‌ఎస్‌కు 302ఓట్లు, కాంగ్రెస్‌కు 244ఓట్లు పోలవగా బీఆర్‌ఎస్ 58ఓట్ల మెజార్టీ పొందింది. తిమ్మాపురంలో బీఆర్‌ఎస్‌కు 441ఓట్లు, కాంగ్రెస్‌కు 322ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 119ఓట్ల మెజార్టీ పొందింది. చివ్వెంలలో బీఆర్‌ఎస్‌కు 951ఓట్లు, కాంగ్రెస్‌కు 874ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 77ఓట్ల మెజార్టీ కనబరిచింది. అక్కలదేవిగూడెంలో బీఆర్‌ఎస్‌కు 343ఓట్లు, కాంగ్రెస్‌కు 191ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 252ఓట్ల ఆధిక్యం లభించింది. పాండ్యానాయక్ తండాలో బీఆర్‌ఎస్‌కు 411ఓట్లు, కాంగ్రెస్‌కు 519ఓట్లు రాగా కాంగ్రెస్ 108ఓట్ల ఆధిక్యం పొందింది. మున్యానాయక్ తండాలో బీఆర్‌ఎస్ 594ఓట్లు, కాంగ్రెస్ 684ఓట్లు పొందగా కాంగ్రెస్ 90ఓట్ల ఆధిక్యం కనబరిచింది. దురాజ్‌పల్లిలో బీఆర్‌ఎస్‌కు 861ఓట్లు, కాంగ్రెస్‌కు 1019ఓట్లు రాగా కాంగ్రెస్ 158ఓట్ల మెజార్టీ పొందింది. ఉండ్రుగొండలో బీఆర్‌ఎస్‌కు 369ఓట్లు, కాంగ్రెస్‌కు 257 ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 110ఓట్ల ఆధిక్యం పొందింది. తుల్జారావుపేటలో బీఆర్‌ఎస్‌కు 205ఓట్లు, కాంగ్రెస్‌కు 283ఓట్లు పోలవగా కాంగ్రెస్ 78 ఓట్ల మెజార్టీ పొందింది. వల్లభాపురంలో బీఆర్‌ఎస్‌కు 371ఓట్లు, కాంగ్రెస్‌కు 317ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 54ఓట్ల మెజార్టీ పొందింది. గుంపులలో బీఆర్‌ఎస్‌కు 435ఓట్లు, కాంగ్రెస్‌కు 154ఓట్లు రాగా బీఆర్‌ఎస్‌కు 281 ఓట్ల ఆధిక్యం లభించింది. జి.తిర్మలగిరిలో బీఆర్‌ఎస్‌కు 546ఓట్లు, కాంగ్రెస్‌కు 423ఓట్లు రాగా బీఆర్‌ఎస్ 132ఓట్ల మెజార్టీ పొందింది. గుంజలూరులో బీఆర్‌ఎస్‌కు 606ఓట్లు, కాంగ్రెస్‌కు 410ఓట్లు పోలవగా బీఆర్‌ఎస్‌కు 196ఓట్ల మెజార్టీ లభించింది.

పెన్‌పహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు ఆధిక్యం

పెన్‌పహాడ్ : గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మున్సిపాలిటీతో పాటు పెన్‌పహాడ్ మండలంలోని వివిధ గ్రామాల్లో బీఆర్‌ఎస్ పార్టీకే ఆధిక్యం లభించింది. మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో బీఆర్‌ఎస్‌కు 503, కాంగ్రెస్‌కు 607 ఓట్లు రాగా 104 కాంగ్రెస్‌కు లీడ్, సింగారెడ్డిపాలెంలో బీఆర్‌ఎస్‌కు 334, కాంగ్రెస్‌కు 387 ఓట్లు రాగా 53 కాంగ్రెస్‌కు లీడ్, మహ్మదాపురంలో బీఆర్‌ఎస్‌కు 348, కాంగ్రెస్‌కు 323 ఓట్లు రాగా 25 బీఆర్‌ఎస్‌కు లీడ్, ధర్మాపురంలో బీఆర్‌ఎస్‌కు 672, కాంగ్రెస్‌కు 642 ఓట్లు రాగా 30 బీఆర్‌ఎస్‌కు లీడ్, భక్తాళాపురంలో బీఆర్‌ఎస్‌కు 351, కాంగ్రెస్‌కు 261 ఓట్లు రాగా 90 బీఆర్‌ఎస్‌కు లీడ్, రంగయ్యగూడెంలో బీఆర్‌ఎస్‌కు 280, కాంగ్రెస్‌కు 271 ఓట్లు రాగా 9 బీఆర్‌ఎస్‌కు లీడ్, మాచారంలో బీఆర్‌ఎస్‌కు 676, కాంగ్రెస్‌కు 596 ఓట్లు రాగా 80 బీఆర్‌ఎస్‌కు లీడ్, పెన్‌పహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 500, కాంగ్రెస్‌కు 710 ఓట్లు రాగా 210 కాంగ్రెస్‌కు లీడ్, అనంతారంలో బీఆర్‌ఎస్‌కు 797, కాంగ్రెస్‌కు 810 ఓట్లు రాగా 13 కాంగ్రెస్‌కు లీడ్, దోసపహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 736, కాంగ్రెస్‌కు 444 ఓట్లు రాగా 292 బీఆర్‌ఎస్‌కు లీడ్, నాగులపహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 312, కాంగ్రెస్‌కు 166 ఓట్లు రాగా 146 బీఆర్‌ఎస్‌కు లీడ్, పొట్లపహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 392, కాంగ్రెస్‌కు 473 ఓట్లు రాగా 81 కాంగ్రెస్‌కు లీడ్, ఎన్ అన్నారంలో బీఆర్‌ఎస్‌కు 819, కాంగ్రెస్‌కు 662 ఓట్లు రాగా 157 బీఆర్‌ఎస్‌కు లీడ్, నారాయణగూడెంలో బీఆర్‌ఎస్‌కు 383, కాంగ్రెస్‌కు 300 ఓట్లు రాగా 83 బీఆర్‌ఎస్‌కు లీడ్, లింగాలలో బీఆర్‌ఎస్‌కు 415, కాంగ్రెస్‌కు 457 ఓట్లు రాగా 42 కాంగ్రెస్‌కు లీడ్, దూపహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 493, కాంగ్రెస్‌కు 430 ఓట్లు రాగా 63 బీఆర్‌ఎస్‌కు లీడ్, జల్మాలకుంట తండాలో బీఆర్‌ఎస్‌కు 432, కాంగ్రెస్‌కు 377 ఓట్లు రాగా 55 బీఆర్‌ఎస్‌కు లీడ్, గాజుల మల్కాపురంలో బీఆర్‌ఎస్‌కు 783, కాంగ్రెస్‌కు 819 ఓట్లు రాగా 36 కాంగ్రెస్‌కు లీడ్, మొర్సకుంట తండాలో బీఆర్‌ఎస్‌కు 107, కాంగ్రెస్‌కు 149 ఓట్లు రాగా 42 కాంగ్రెస్‌కు లీడ్, నూర్జహాన్ పేటలో బీఆర్‌ఎస్‌కు 137, కాంగ్రెస్‌కు 101 ఓట్లు రాగా 36 బీఆర్‌ఎస్‌కు లీడ్, చీదెళ్లలో బీఆర్‌ఎస్‌కు 973, కాంగ్రెస్‌కు 735 ఓట్లు రాగా 238 బీఆర్‌ఎస్‌కు లీడ్, చెట్లముకుందాపురంలో బీఆర్‌ఎస్‌కు 291, కాంగ్రెస్‌కు 248 ఓట్లు రాగా 43 బీఆర్‌ఎస్‌కు లీడ్, చినసీతారాంతండాలో బీఆర్‌ఎస్‌కు 160, కాంగ్రెస్‌కు 296ఓట్లు రాగా 136 కాంగ్రెస్‌కు లీడ్, తంగెళ్లగూడెంలో బీఆర్‌ఎస్‌కు 337, కాంగ్రెస్‌కు 303 ఓట్లు రాగా 34 బీఆర్‌ఎస్‌కు లీడ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పూజలు



ఆలయంలో పూజలు చేస్తున్న జగదీశ్‌రెడ్డి

భానుపురి : సూర్యాపేట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ్ల జగదీష్ రెడ్డి సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికలకు ముందు తమ నామినేషన్ పత్రాలను శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పాదాల చెంత ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి నామినేషన్ వేయడం, గెలిచిన అనంతరం స్వామి వారిని దర్శించి ఆశీస్సులు పొందడం ఆనవాయితీ. ఈ క్రమంలోనే ఆదివారం ఎన్నికల ఫలితాలు వెలువడి వరుసగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో జగదీష్‌రెడ్డి తన కుమారుడు వేమన్ రెడ్డి తో కలిసి వేంకటేశ్వర స్వామి ఆలయానికి రాగా అర్చకులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు, శ్రీహరి ఆచార్యులు, సంకర్షణాచార్యులు, ఫణికుమార్ ఆచార్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి వై. శ్రీనివాసరెడ్డి, సిబ్బంది శ్రీనివాసాచార్యులు, శరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాసోజు శ్రీకాంతాచారికి ఘన నివాళి



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

అర్వపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని ఆదివారం రాత్రి అర్వపల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ–ఓయూ జేఏసీ చైర్మన్ సోముల వంశీయాదవ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్, బైరబోయిన సైదులు, మహరాజు, అలువాల వెంకటస్వామి, ఎం.స్వరాజ్యం, పులిచర్ల నరహరి, కనుకు మహేష్, కుంభం రాజు, ఎం.సురేష్, కోటిప్రసాద్, కనుకు రేణుక, సాయిని మణి, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి ప్రజలకు రుణపడి ఉంటాం



దేవాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. సోమవారం స్థానిక శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గ చరిత్రలో ఇంతవరకు ఎప్పుడూ లేని విధంగా కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేలును ప్రజలు 50వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలిపించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, కొండ వెంకన్న, మేకల రాంబాబు, గుడిసె కిరణ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

సూర్యాపేట : సూర్యాపేట పట్టణానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ల మరమ్మతులో భాగంగా మంగళ, బుధ వారాలు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకొని సహకరించాలని ఆయన కోరారు.

కాంగ్రెస్ నాయకుల విజయోత్సవాలు



తిరుమలగిరిలో సంబరాలు చేసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



అర్వపల్లి : కొమ్మాలలో..

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందుల సామేల్ ఘన విజయం సాధించడం పట్ల ఆ పార్టీ నాయకులు ఆదివారం రాత్రి, సోమవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి కూడళ్లలో నృత్యాలు చేశారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మండల శాఖ అధ్యడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు వీరేష్, జమ్మిలాల్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్కర్, ఎర్ర యాదగిరి, అబ్బాస్, రామారావు, సతీష్, వెంకన్న పాల్గొన్నారు.

అర్వపల్లి : తుంగతుర్తి ఎమ్మెల్యేగా మందుల సామేలు అధిక మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం రాత్రి కొమ్మాల, జాజిరెడ్డిగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు విజయోత్సవాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ర్యాలీలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు మోరపాక సత్యం, శిగ నసీర్‌గౌడ్, దాసరి సోమయ్య, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ ఘన విజయం సాధించడంతో సోమవారం మండల పరిధిలోని ఈటూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి, సంబరాలు చేసుకున్నారు. బాణసంచాకాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చింతరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, సర్పంచ్ పసుపులేటి ప్రేమలతవెంకట్‌రెడ్డి, గంట గోపాల్‌రెడ్డి, గంగి అవిలయ్య, కన్నెబోయిన రమేష్, లింగయ్య, మూత ప్రసాద్, పేరాల వెంకన్న, రాంపల్లి సోమన్న పాల్గొన్నారు.



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో ర్యాలీ..



నాగారం : ఈటూరులో..

ప్రతి పల్లెలోనూ కాంగ్రెస్ పార్టీదే ఆధిక్యం

- తుంగతుర్తి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో మెజార్టీ ఓట్లు సామేలుకే

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మున్సిపాలిటీతో పాటు మండలంలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం లభించింది.

గ్రామాల వారీగా వచ్చిన మెజార్టీ..

మామిడాలలో కాంగ్రెస్‌కు 431ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 317ఓట్లు రాగా కాంగ్రెస్ 114ఓట్ల మెజార్టీ పొందింది. జలాల్‌పురంలో బీఆర్‌ఎస్‌కు 1238ఓట్లు, కాంగ్రెస్‌కు 772ఓట్లు పోలవగా కాంగ్రెస్‌కు 446ఓట్ల మెజార్టీ లభించింది. రాజానాయక్ తండాలో కాంగ్రెస్‌కు 183ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 190ఓట్లు రాగా కాంగ్రెస్ 07ఓట్ల మెజార్టీ పొందింది. సిద్దిసముద్రంలో కాంగ్రెస్‌కు 442ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 212ఓట్లు కాంగ్రెస్ 230ఓట్ల ఆధిక్యం కనబరిచింది. గుండెపురిలో కాంగ్రెస్‌కు 929ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 579ఓట్లు రాగా కాంగ్రెస్ 350ఓట్ల మెజార్టీ పొందింది. బండ్లపల్లిలో కాంగ్రెస్‌కు 494ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 287ఓట్లు రాగా కాంగ్రెస్ 207ఓట్ల మెజార్టీ పొందింది. వెలిశాలలో కాంగ్రెస్‌కు 1190ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 811ఓట్లు రాగా కాంగ్రెస్ 379ఓట్ల మెజార్టీ పొందింది. మర్రికుంట తండాలో కాంగ్రెస్‌కు 423ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 285ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 138ఓట్ల మెజార్టీ లభించింది. తొండలో కాంగ్రెస్‌కు 1496ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 1058ఓట్లు రాగా కాంగ్రెస్ 438ఓట్ల ఆధిక్యం పొందింది. తాటిపాములలో కాంగ్రెస్‌కు 1371ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 973ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 398ఓట్ల మెజార్టీ లభించింది. అనంతారంలో కాంగ్రెస్‌కు 684ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 306ఓట్లు పోలవగా కాంగ్రెస్ 378ఓట్ల ఆధిక్యం పొందింది. మాలిపురంలో కాంగ్రెస్‌కు 1402ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 701ఓట్లు రాగా కాంగ్రెస్ 701ఓట్ల మెజార్టీ పొందింది.నందాపురంలో కాంగ్రెస్‌కు 332ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 211ఓట్లు రాగా కాంగ్రెస్ 121ఓట్ల ఆధిక్యం కనబరిచింది. నెల్లిబండ తండాలో కాంగ్రెస్‌కు 349ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 130ఓట్లు రాగా కాంగ్రెస్ 219ఓట్ల మెజార్టీ పొందింది. ఈదులపర్రెతండాలో కాంగ్రెస్‌కు 254ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 215ఓట్లు లభించగా కాంగ్రెస్ 39ఓట్ల ఆధిక్యం కనబరిచింది. తిరుమలగిరిలో కాంగ్రెస్‌కు 4277ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 3036ఓట్లు రాగా కాంగ్రెస్ 1241ఓట్ల మెజార్టీ కనబరిచింది.

తుంగతుర్తి : మండలంలో మొత్తం 33,397 ఓట్లు ఉండగా 28,990మంది ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సామేల్‌కు 17,156 ఓట్లు రాగా, బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్‌కుమార్‌కు 9,551 ఓట్లు వచ్చాయి. దీంతో మండలంలో కాంగ్రెస్‌కు 7,605 ఆధిక్యం లభించింది.

తుంగతుర్తి మండలంలో గ్రామాల వారీగా..

కొత్తగూడెం గ్రామంలో కాంగ్రెస్‌కు 940ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 548ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ 392ఓట్ల మెజార్టీ కనబరిచింది. కర్విరాల గ్రామంలో కాంగ్రెస్‌కు 216ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 176ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 40ఓట్ల మెజార్టీ వచ్చింది. అన్నారం గ్రామంలో కాంగ్రెస్‌కు 1719ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 1005ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 714ఓట్ల మెజార్టీ వచ్చింది. సంగెం గ్రామంలో కాంగ్రెస్‌కు 648ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 390ఓట్లు రాగా కాంగ్రెస్ 258ఓట్ల మెజార్టీ కనబరిచింది. దోనబండతండాలో కాంగ్రెస్‌కు 308ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 146ఓట్లు పోలవగా కాంగ్రెస్ 162ఓట్ల మెజార్టీ పొందింది. కేశవాపురం గ్రామంలో కాంగ్రెస్‌కు 185ఓట్లు బీఆర్‌ఎస్‌కు 102 ఓట్లు రాగా కాంగ్రెస్ 83ఓట్ల మెజార్టీ కనబరిచింది. వెలుగుపల్లి గ్రామంలో కాంగ్రెస్‌కు 1171ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 744ఓట్లు రాగా కాంగ్రెస్ 427ఓట్ల మెజార్టీ పొందింది. కోతితండాలో కాంగ్రెస్‌కు 186ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 163ఓట్లు పోలవగా కాంగ్రెస్ 23ఓట్ల మెజార్టీ లభించింది. సింగారంతండాలో కాంగ్రెస్‌కు 175ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 145ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 30ఓట్ల మెజార్టీ వచ్చింది. బండరామారంలో కాంగ్రెస్‌కు 601ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 455ఓట్లు రాగా కాంగ్రెస్‌కు 146ఓట్ల మెజార్టీ లభించింది. మంచతండాలో కాంగ్రెస్‌కు 576ఓట్లు బీఆర్‌ఎస్‌కు 270ఓట్లు రాగా కాంగ్రెస్ 306ఓట్ల మెజార్టీ పొందింది. తుంగతుర్తిలో కాంగ్రెస్‌కు 2978ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 1152ఓట్లు పోలవగా కాంగ్రెస్‌కు 1826ఓట్ల మెజార్టీ లభించింది. గానుగుబండలో కాంగ్రెస్‌కు 776ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 524ఓట్లు రాగా కాంగ్రెస్ 252ఓట్ల మెజార్టీ పొందింది. మానాపురంలో కాంగ్రెస్‌కు 461ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 174ఓట్లు పోలవగా కాంగ్రెస్ 287ఓట్ల ఆధిక్యం కనబరిచింది. ఏనెకుంటతండాలో కాంగ్రెస్‌కు 299ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 168ఓట్లు రాగా కాంగ్రెస్ 131ఓట్ల మెజార్టీ పొందింది. రావులపల్లిలో కాంగ్రెస్‌కు 1179 ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 586ఓట్లు పోలవగా కాంగ్రెస్‌కు 593ఓట్ల ఆధిక్యం లభించింది. వెంపటిలో కాంగ్రెస్‌కు 1622ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 894ఓట్లు రాగా కాంగ్రెస్ 728ఓట్ల మెజార్టీ పొందింది. దేవునిగుట్టతండాలో కాంగ్రెస్‌కు 299ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 213ఓట్లు పోలవగా కాంగ్రెస్ 86ఓట్ల ఆధిక్యం పొందింది. రామన్నగూడెంతండాలో కాంగ్రెస్ 315ఓట్లు, బీఆర్‌ఎస్ 219ఓట్లు పొందగా కాంగ్రెస్‌కు 96ఓట్ల మెజార్టీ లభించింది. తూర్పుగూడెంలో కాంగ్రెస్‌కు 769ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 552ఓట్లు రాగా కాంగ్రెస్ 217ఓట్ల మెజార్టీ కనబరిచింది. గొట్టిపర్తిలో కాంగ్రెస్‌కు 1733ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 825ఓట్లు పోలవగా కాంగ్రెస్ 808ఓట్ల మెజార్టీ పొందింది.



నాగారం: ఓటేసేందుకు బారులుదీరిన జనం(ఫైల్)

నాగారం మండలంలో..

నాగారం : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నాగారం మండలంలో తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌కు 12,316, బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌కు 6,617, బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్యకు 438 ఓట్లువచ్చాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం కనబరిచింది.

గ్రామాల వారీగా మెజార్టీ..

వర్ధమానుకోటలో కాంగ్రెస్‌కు 1,887ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 944ఓట్లు పోలవగా కాంగ్రెస్ 943ఓట్ల మెజార్టీ పొందింది. నర్సింహులగూడెంలో కాంగ్రెస్‌కు 212ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 138ఓట్లు రాగా కాంగ్రెస్ 74ఓట్ల ఆధిక్యం పొందింది. పేరబోయినగూడెంలో కాంగ్రెస్‌కు 277ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 150ఓట్లు పొందగా కాంగ్రెస్ 127ఓట్ల మెజార్టీ కనబరిచింది. నాగారం బంగ్లాలో కాంగ్రెస్‌కు 479ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 187ఓట్లు రాగా కాంగ్రెస్ 292ఓట్ల ఆధిక్యం పొందింది. మాచిరెడ్డిపల్లిలో కాంగ్రెస్‌కు 574ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 306ఓట్లు పోలవగా కాంగ్రెస్ 268ఓట్ల మెజార్టీ పొందింది. నాగారంలో కాంగ్రెస్‌కు 1000ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 661ఓట్లు రాగా కాంగ్రెస్ 339ఓట్ల మెజార్టీ పొందింది. డి.కొత్తపల్లిలో కాంగ్రెస్‌కు 910ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 508ఓట్లు రాగా కాంగ్రెస్ 402ఓట్ల ఆధిక్యం కనబరిచింది. పసునూర్‌లో కాంగ్రెస్‌కు 1153ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 738ఓట్లు రాగా కాంగ్రెస్ 415ఓట్ల మెజార్టీ పొందింది. లక్ష్మాపురంలో కాంగ్రెస్‌కు 305ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 149ఓట్లు లభించగా కాంగ్రెస్ 156ఓట్ల ఆధిక్యం కనబరిచింది. శాంతినగర్‌లో కాంగ్రెస్‌కు 242ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 194ఓట్లు రాగా కాంగ్రెస్ 48ఓట్ల మెజార్టీ పొందింది. పస్తాలలో కాంగ్రెస్‌కు 1248ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 755ఓట్లు రాగా కాంగ్రెస్ 493ఓట్ల ఆధిక్యం కనబరిచింది. ఫణిగిరిలో కాంగ్రెస్‌కు 1852ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 843 ఓట్లు రాగా కాంగ్రెస్ 1009 మామిడిపల్లిలో కాంగ్రెస్‌కు 811ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 340ఓట్లు రాగా కాంగ్రెస్ 471ఓట్ల మెజార్టీ పొందింది. ఈటూరులో కాంగ్రెస్‌కు 1466ఓట్లు, బీఆర్‌ఎస్‌కు 704ఓట్లు రాగా కాంగ్రెస్ 762ఓట్ల ఆధిక్యం కనబరిచింది.

నూతనకల్‌లో ఆధిక్యం ఇలా..

నూతనకల్ : గత నెల 30న జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం లభించింది. మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో బీఆర్‌ఎస్‌కు 931, కాంగ్రెస్‌కు 1350 ఓట్లు రాగా 249 కాంగ్రెస్‌కు లీడ్, సోమ్లాతండాలో బీఆర్‌ఎస్‌కు 241, కాంగ్రెస్‌కు 319 ఓట్లు రాగా 78 కాంగ్రెస్‌కు లీడ్, బక్కహేమ్లాతండాలో బీఆర్‌ఎస్‌కు 258, కాంగ్రెస్‌కు 429 ఓట్లు రాగా 171 కాంగ్రెస్‌కు లీడ్, టీక్యాతండాలో బీఆర్‌ఎస్‌కు 231, కాంగ్రెస్‌కు 462 ఓట్లు రాగా 231 కాంగ్రెస్‌కు లీడ్, యడవెల్లిలో బీఆర్‌ఎస్‌కు 651, కాంగ్రెస్‌కు 793 ఓట్లు రాగా 142 కాంగ్రెస్‌కు లీడ్, లింగంపల్లిలో బీఆర్‌ఎస్‌కు 582, కాంగ్రెస్‌కు 982 ఓట్లు రాగా 400 కాంగ్రెస్‌కు లీడ్, మాచనపల్లిలో బీఆర్‌ఎస్‌కు 496, కాంగ్రెస్‌కు 835 ఓట్లు రాగా 331 కాంగ్రెస్‌కు లీడ్, బిక్కుమళ్లలో బీఆర్‌ఎస్‌కు 358, కాంగ్రెస్‌కు 474 ఓట్లు రాగా 116 కాంగ్రెస్‌కు లీడ్, పెద నెమిలలో బీఆర్‌ఎస్‌కు 586, కాంగ్రెస్‌కు 871 ఓట్లు రాగా 285 కాంగ్రెస్‌కు లీడ్, దిర్శనపల్లిలో బీఆర్‌ఎస్‌కు 287, కాంగ్రెస్‌కు 434 ఓట్లు రాగా 147 కాంగ్రెస్‌కు లీడ్, మిర్యాలలో బీఆర్‌ఎస్‌కు 925, కాంగ్రెస్‌కు 1163 ఓట్లు రాగా 238 కాంగ్రెస్‌కు లీడ్, అల్గునూరులో బీఆర్‌ఎస్‌కు 276, కాంగ్రెస్‌కు 372 ఓట్లు రాగా 96 కాంగ్రెస్‌కు లీడ్, నూతనకల్‌లో బీఆర్‌ఎస్‌కు 1272, కాంగ్రెస్‌కు 2208 ఓట్లు రాగా 936 కాంగ్రెస్‌కు లీడ్, చిల్పకుంట్లలో బీఆర్‌ఎస్‌కు 567, కాంగ్రెస్‌కు 1579 ఓట్లు రాగా 1012 కాంగ్రెస్‌కు లీడ్, వెంకెపల్లిలో బీఆర్‌ఎస్‌కు 393, కాంగ్రెస్‌కు 771 ఓట్లు రాగా 375 కాంగ్రెస్‌కు లీడ్, ఎర్రపహాడ్‌లో బీఆర్‌ఎస్‌కు 771, కాంగ్రెస్‌కు 1158 ఓట్లు రాగా 387కాంగ్రెస్‌కు లీడ్ వచ్చినట్లు అధికారులు తెలిపారు.

ఉత్కంఠ భరితంగా సాగిన కౌంటింగ్

సూర్యాపేట : సూర్యాపేట నియోజకవర్గ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియలో 14 టేబుళ్లపై 20 రౌండ్లలో చేపట్టారు. మొదటి రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డికి 4418 ఓట్లు రాగా సమీప అభ్యర్థి జగదీష్‌రెడ్డి కంటే 32 ఓట్ల మెజార్టీని సాధించారు. 2వ రౌండ్ నుంచి 12వ రౌండ్ వరకు బీఆర్‌ఎస్ అభ్యర్థి మెజార్టీని సాధించి కొనసాగించారు. 13వ, 17వ, 18వ, 19వ రౌండ్లలో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థికి స్వల్ప మెజార్టీ వచ్చినా.. అప్పటికే బీఆర్‌ఎస్ అభ్యర్థి 4వేల పైచిలుకు ఆధిక్యంలో కొనసాగుతుండడంతో కాంగ్రెస్ పుంజుకోలేకపోయింది. అదే విధంగా బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావుకు 7వ రౌండ్‌లో మాత్రమే బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డి కంటే 654 ఓట్ల మెజార్టీ వచ్చింది.

తిరుమలగిరి : తుంగతుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్ 19 రౌండ్‌లకు గానూ అన్ని రౌండ్‌లలో ఆధిక్యతను కనబర్చారు. మొదటగా మోత్కూర్ మండలం నుంచి లెక్కింపు ప్రారంభమై చివరగా తిరుమలగిరి మండలంతో ముగిసింది. ప్రతి రౌండ్‌లో భారీ మెజార్టీ రావడంతో నియోజకవర్గంలో ఇప్పటివరకు ఏ అభ్యర్థికి రానంత మెజార్టీని మందుల సామేల్ సాధించారు.

సూర్యాపేట నియోజకవర్గంలో రౌండ్ల వారీగా..

రౌండ్	బీఆర్‌ఎస్	కాంగ్రెస్	బీఎస్పీ	బీజేపీ
1వ	4386	4418	1013	1579
2వ	4465	3805	1980	1065
3వ	4467	3512	472	2241
4వ	4012	2938	454	2027
5వ	3863	3047	399	2537
6వ	3802	2909	337	2377
7వ	2288	2282	283	2942
8వ	3617	3235	314	2873
9వ	3417	3287	650	2900
10వ	3877	3464	1166	2438
11వ	3880	3520	691	1990
12వ	4040	3685	555	1314
13వ	3832	4192	1197	1682
14వ	4286	4094	571	1683
15వ	4280	4029	341	1597
16వ	3957	3514	918	2480
17వ	3003	3618	767	1768
18వ	3579	4008	721	1850
19వ	3874	4137	779	2286
20వ	1206	991	106	453

తుంగతుర్తి నియోజకవర్గంలో రౌండ్ల వారీగా..

రౌండ్లు	సామేల్	కిషోర్	ఆధిక్యత
1వ	7,517	4070	3,447
2వ	7,814	4,838	2,976
3వ	7,111	3,885	3,226
4వ	7,240	4,223	3,017
5వ	6,671	4,146	2,525
6వ	6,581	4,227	2,354
7వ	7,081	4,517	2,564
8వ	6,851	4,465	2,386
9వ	7,534	5,263	2,271
10వ	6,801	3,803	2,998
11వ	6,896	4,573	2,323
12వ	6,668	4,670	1,998
13వ	6,629	3,676	2,953
14వ	6,832	3,776	3,056
15వ	7,588	4,180	3,408
16వ	7,433	3,980	3,453
17వ	6,868	4,494	2,374
18వ	7,321	4,667	2,654
19వ	875	605	270
మొత్తం	128311	78058	50,253

దాతల సహకారంతో మాలధారులకు అన్నదానం

మునగాల : మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. అన్నదానానికి మండల కేంద్రానికి చెందిన రచ్చా శ్రీనివాస్ –వెంకటరమణ, వంగాల అనిల్‌కుమార్ –శిరీష, బత్తిని నాగరాజు –పిచ్చమ్మ, ముకుందాపురం గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాసరావు –నాగమణి దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే మెరుగైన పాలన

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ మెరుగైన పాలన అందిస్తుందని సర్పంచ్ శాసనాల నాగసైదయ్య అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే కోరిక నెరవేరడంతో యూత్ కాంగ్రెస్ నాయకుడు చీకూరి సతీష్ సోమవారం గోపాలపురంలోని ఆంజనేయస్వామి ఆలయంలో సర్పంచ్‌తో కలిసి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నాడు.

బీఆర్‌ఎస్ నిరంకుశ పోకడలతో వ్యతిరేకత

మఠంపల్లి : బీఆర్‌ఎస్ నాయకుల నిరంకుశ పోకడలతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీకి తగురీతిలో గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సాముల శివారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, అరుణాసైదులు, కర్నె వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, బుచ్చయ్య, ఎల్లారెడ్డి, నగురువయ్య, చంద్రయ్య, రామిరెడ్డి, మహేష్‌గౌడ్, వీరబాబు, లింగయ్యయాదవ్, పాల్గొన్నారు.

కార్తీకమాస సామూహిక వ్రతం

నేరేడుచర్ల : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శివాలయంలో భక్తులు సోమవారం సామూహిక వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.